# మాయ

కుప్పిలి పద్మ

మంచు తుంపర్లతో తడితడిగా మెరుస్తోన్న వూదారంగు ఆకాశం కింద పచ్చగా వణుకుతోన్న కొబ్బరాకుల చెట్ల కింద వున్న ఆ డాబా యింటి పూజగదిలోంచి చామంతుల సువాసన, అగరొత్తుల సుగంధం, వంట గదిలోంచి కాఫీ సువాసనలు తేలివస్తోన్న ఆ సమయంలో హాల్లో వున్న ఫోన్ మోగుతోంది అదే పనిగా.

నుదుట చిన్నబొట్టుతో ఫ్రెష్‌గా వున్న సూర్యనారాయణగారు ఫోన్‌వేపు వెళుతోండగా వంటగదిలోంచి కాఫీ గ్లాస్‌తో జానకిగారు అటువేపే వచ్చారు.

ఫోన్ తీసి మాట్లాడుతోన్న ఆయన ముఖంలో మెల్లమెల్లగా పెరుగుతోన్న ఆదుర్దాని చూస్తూ, 'యేమైై వుంటుంది,' అనుకొంటూ కుర్చీలో కూర్చుని కాఫీ గ్లాస్ పక్కనున్న బల్లపై వుంచి ఆయనవేపే చూస్తున్నారు జానకి.

ఫోన్ పెట్టేసి ఆమె యెదురుగా కూర్చున్నారు సూర్యనారాయణగారు. ఆయన ముఖాన్ని పదుతోన్న చెమటలుచూసి ఆమె ఫ్యాన్‌స్విచ్ వేశారు.

"రెండ్రోజులుగా మాయ కనిపించట్లేదట" చెప్పారాయన.

"యెవరికి" అడిగాడు జానకి.

"యింట్లో, ఆఫీస్‌లో కూడా."

జానకిగారి కళ్ళలో కమ్ముకొంటోన్న ఆందోళనని చూస్తూ, "మనం హైద్రాబాద్ వెళదామా, ఉమవాళ్ళూ బయలుదేర్తున్నారంట" అన్నారాయన.

"వాళ్ళ ఫ్రెండ్స్‌ని కనుక్కున్నారా" ఆశగా అడిగారామె.

"వాళ్ళకీ తెలీదట" అన్నారాయన.

యేం తోచనట్టు కూర్చొన్న సూర్యనారాయణగారిని చూసి జానకిగారు తన ఆదుర్దాని కంట్రోల్ చేసుకొంటూ త... గా ప్రయాణపు యేర్పాట్లు చేశారు. ఫ్లైట్ టేకాఫ్ అయ్యాక ఆమె ... నుంచి బైటికి చూస్తే వొత్తైన తెల్లని మబ్బుల మైదానం...

'మాయకి వీటిని చూడటం యెంతిష్టమో. మాయ కనిపించకపోవటమేంటి' అనుకొంటుంటే, ఆమెకి మాయ హైద్రాబాద్ వెళ్ళటం గుర్తొచ్చింది. హైద్రాబాద్‌లో వుంటున్న తన రెండవ కూతురు శైలజకి యిద్దరు పిల్లలు- పావని, పల్లవి. పావని వో కాల్ సెంటర్లో పనిచేస్తోంది.

"హాలీడేస్ అయి తిరిగి యూనివర్సిటీలో చేరే దాకా యీ వుద్యోగం చేయక్కా. యిదో యెక్స్‌పీరియన్స్. యీ ఫేస్ అంతా టెంపరరీ అని తెలుసు. జాయిన్ కా ఫన్" అంది పల్లవి.

"యస్... యీ వుద్యోగాలు కెరీర్ కాదు. యంగ్ లైఫ్‌కి కమర్షియల్ బ్రేక్ అనుకో. యెవ్వరూ సీరియస్‌గా తీసుకోరు. త్వరత్వరగా మరో జాబ్‌లోకి మారిపోతుంటారు," అంది శైలజ.

డిగ్రీ యెగ్జామ్స్ రాసిన మాయ సి.వి.ని పావని తనకు తెలిసిన యెజెన్సీలో యిచ్చింది. మాయకి వుద్యోగమొచ్చింది. శైలజ యింట్లోనే వుంటోంది మాయ. 'మాయ యెందుకు కనిపించటం లేదు. శైలూ యెంత గాభరా పడుతుందో' అనుకున్నారామె.

ఉమక్కని, జానకిగారిని రిసీవ్ చేసుకోవడానికని యెయిర్‌పోర్ట్‌కి వెళుతుంటే, అప్పుడప్పుడూ మాయ తనతో, తన పిల్లలు పావని, పల్లవిలతో షేర్ చేసుకొన్న విషయాలు గుర్తొస్తున్నాయి శైలూకి.

వుద్యోగానికి వెళ్ళడానికి ముందురోజు కాసిన్ని బట్టలు కొనుక్కోవాలని పావనితో షాపింగ్‌కి బయలుదేరినప్పుడు, "యిదిగో ఆ చుడీదార్, చున్నీలు వదిలి జీన్స్, షర్ట్స్, ప్యాంట్స్ కొనుక్కో" అంది పల్లవి.

"మాకు తెలుసులే" అంది పావని.

"షూస్ కూడా అక్కా" తిరిగి అరిచింది.

మొత్తానికి జీన్స్, ట్రౌజర్స్, టాప్స్ కొనుక్కొని యింటికొచ్చాం. మరునాడు ఆఫీస్‌కి బయలుదేరుతుంటే పావని జీన్స్ వేస్కోమంది.

జీన్స్‌పై టాప్ వేస్కొని బైటికి రావటానికి కొంచెం మొహమాటపడుతూ రూమ్‌లోంచి హాల్లోకొచ్చిన మాయను టి.వి. చూస్తున్న పల్లవి, "అక్కా, యిప్పుడే యెర్రబస్సు దిగి జీన్స్ వేస్తున్నట్టుగా వున్నావ్... ముందా బొట్టు తీసెయ్... ఆ జడకి రబ్బర్‌బ్యాండ్ తీసి క్లిప్ పెట్టుకో, వొకచేతి గాజులు తీసెయ్...' అంటూ కింద నుంచి పై వరకు మాయని చూస్తూ "అలా బిగుసుకుపోకు... ఫ్రీగా వుండు... అదెక్కడికీ పోదుగానీ అస్తమానం ఆ షర్ట్‌నలా కిందకి లాగకు... యెవర్నైనా పరిచయం చేయగానే హలో, హాయ్ అను వూరికే నమస్కారాలు పెట్టకు. షేక్‌హాండీ..." చెపుతోన్న మాటలను మధ్యలో కట్ చేస్తూ.

"అబ్బ దాన్నలా బెదరగొట్టకు... మా అమ్మ దాన్ని కాస్త తనకు నచ్చినట్టుగా పెంచింది" అంది శైలజ.

తనను రక్షించినందుకు కృతజ్ఞతగా పిన్నివైపు చూస్తూ వెహికిల్ వచ్చేస్తుందని బైటికి పరిగెత్తింది మాయ. క్యాబ్ వచ్చింది. డ్రైవర్ కాకుండా అదే కాల్‌సెంటర్‌లో పనిచేస్తున్న యిద్దరున్నారు. పరిచయాల య్యాయ్. సెంటర్ రాగానే ఆక్సంట్ ట్రైనింగ్ హాల్లోకి వెళ్ళింది మాయ. అప్పటికే కొత్తగా జాయినయిన బ్యాచ్‌తో హాలు దాదాపు నిండిపోయి వుంది. వొక అమెరికన్ యువతి తనను తాను పరిచయం చేసుకొని క్లాస్ చెప్పడం మొదలుపెట్టింది.

'అంతా అయోమయమే... అమెరికన్‌లా మాట్లాడడం తనకెక్కడొస్తుంది... యీ వుద్యోగం పోయేట్టే వుంది' అనుకొంది మాయ.




కథ

క్లాస్ అయ్యాక క్లాస్‌లోంచి బైటకొచ్చేసరికి మిగిలిన వాళ్ళందరూ, 'నీకర్థమైందా... నీకర్థమైందా' అని ఒకళ్ళనొకళ్ళు అడిగి అంతా గట్టిగట్టిగా నవ్వుకొంటున్నారు.

తనకే కాకుండా యెవ్వరికీ ఆ ఆక్సంట్ అర్థం కాలేదన్నమాట. వాళ్ళలో చాలామంది సిటీలో పుట్టి పెరిగినవాళ్ళు. వాళ్ళ డ్రస్సింగ్ అంతో యింతో సునాయాసంగా మాట్లాడుతున్న యింగ్లీషు చూసి వాళ్ళందరికీ అర్థమయిందనుకున్నా వాళ్ళ నవ్వులు కొండంత ధైర్యాన్నిచ్చాయి. వాళ్ళ కంటే వెనకబడి లేనందుకు రవ్వంత ఆనందంగా అనిపించింది.

ఆ తర్వాత రోజు క్లాస్‌లో నిఖిల్ ఆక్సంట్ ట్రైనర్‌గా తనని అందరికీ పరిచయం చేసుకున్నాడు. పదాలని యెలా పలకాలో చెప్పటంతో పాటు అటు పక్కవాళ్ళతో మాట్లాడుతున్నప్పుడు యెంతో సహనంగా వుండాలి. వాళ్ళు ఎంత విసిగించినా యేమాత్రం విసుగు లేకుండా పొలైట్‌గా సింపుల్‌గా వుండాలని నిఖిల్ యెక్స్‌ప్లెయిన్ చేస్తున్నాడు.

'యిదేదో... కాస్త అర్థమయేట్టుగా వుందే...' అనుకొంది మాయ.



"యెందుకలా నవ్వుతున్నావ్... యేం మళ్ళీ నీకో డోస్ యిచ్చిందా... యీ మధ్య నీ కాల్స్ యావరేజ్ టైమ్‌ని బాగా మానిటర్ చేస్తున్నట్టుందిగా... మేడమ్‌ని ప్రసన్నం చేసుకొనే మంచి ఐడియా ఇస్తా. రెండు రింగ్‌టోన్స్ లంచమిచ్చుకో" చిన్నగా నవ్వుతూ అంది దీప్తి.

వో రోజు క్యాబ్‌లో వెళ్తుంటే వో పాయింట్ దగ్గర నిఖిల్ కూడా యెక్కాడు.

"హాయ్ మాయా...' అన్నాడు నిఖిల్.

"అతనికి తన పేరు భలే గుర్తుందే" అనుకొంది మాయ.

క్యాబ్ దిగాక అతను కూడా వర్క్ స్టేషన్‌వైపే వెళ్తుంటే,

"అదేంటి మీరు ట్రైనర్ కదా...యిటెళ్తున్నారేంటి" అడిగింది మాయ.

"యిదీ, అదీ కూడా చేస్తుంటా... ఫ్రెష్ బ్యాచ్ వచ్చినప్పుడు ఆ పని, లేనప్పుడు యీ పని" అన్నాడు.

"వో..." అంది మాయ.

"పింక్ మార్బుల్...' అన్నాడతను.

"యేంటి..." అడిగింది.

"మీరు వో అన్నప్పుడు మీ లిప్స్ చాలా బావుంటాయి. పింక్ కలర్ మార్బుల్‌లా" చాలా క్యాజువల్‌గా అంటుంటే ఆశ్చర్యపోయింది మాయ.

ఆ రాత్రి వాష్‌రూమ్‌లోంచి వెళ్ళినప్పుడు వాష్‌బేస్‌పైన వున్న అద్దంలో చూస్కున్నప్పుడు ఆమె చూపులు కొద్దిసేపు ఆమె పెదవులపైనే నిలిచాయి.

'అంతా తనని అందంగా వుంటావంటారు గాని పింక్ మార్బుల్ అని తనకెవ్వరూ కాంప్లిమెంట్ యివ్వలేదే, నిఖిల్‌కి థ్యాంక్స్ కూడా చెప్పలేదు యేమనుకొన్నాడో...'

మాయకి యెదురుగా వున్న వర్క్ స్టేషన్లో వున్న అమ్మాయి పెదవులు మెరుస్తున్నాయ్. ఆ మెరుపులో చిన్న అందముంది.

'అదేం లిప్‌స్టిక్కో రేపు పల్లవిని అడగాలి' అనుకొంది మాయ.

***

మర్నాడు క్యాబ్ కోసం వెయిట్ చేస్తుంటే వొక ఎస్ఎంఎస్ వచ్చింది. వోపెన్ చేసి చూస్తే నిఖిల్ నుంచి ఫ్రెండ్‌షిప్ మీద.

రిప్లై కూడా యిచ్చేసింది. యిక్కడ పనిచేసే చోట నుంచి యింట్లో పావనీ, పల్లవి నుంచి చాలాచోట్ల రకరకాల మెసేజ్‌లు అటూ యిటూ వెళ్ళిపోతుంటాయ్. అన్నీ డౌన్‌లోడ్ చేసుకొన్నవే. పండగలకి, ఫంక్షన్‌లకి వొకే మెసేజ్ రకరకాల మంది నుంచి వస్తుంటాయ్. అలా డౌన్‌లోడ్ చేసిన మెసేజ్ నచ్చలా.

'నిఖిల్ యేదైనా సొంతంగా ప్రిపేర్ చేసుంటే యెంత బావుణ్ణు... అయినా కాసేపట్లో క్యాబ్‌లో కలవబోతున్నాం కదా. అయినా పంపిచ్చాడే... తన యెదురుగా లేనప్పుడు కూడా... తన గురించి ఆలోచిస్తున్నాడన్నమాట' అనుకొంది మాయ.

క్యాబ్ వచ్చింది. నెక్ట్స్ పికప్ నిఖిల్‌ది అనుకొంది. ఆ క్యాబ్‌లో అప్పటికే యెవరితోనో ఫోన్‌లో మాట్లాడుతోన్న దీప్తి, 'హాయ్' అనేసి తిరిగి అటుపక్కవాళ్ళు మాట్లాడుతోంది వింటూ గట్టిగట్టిగా నవ్వుతోంది.

నెక్ట్స్ పికప్‌లో నిఖిల్ యెక్కాడు.

అతను అందరికీ 'హాయ్' చెప్పాడు. వొక మూడు నిముషాల తర్వాత ఫోన్ పెట్టేసి కూడా నవ్వుతూనే వుంది దీప్తి.

"యేంటి అడల్ట్ జోక్సా... మాక్కూడా చెప్పు" అన్నాడు నిఖిల్.

"యా..." అంది దీప్తి.

"నీకెలా తెల్సు" ఆశ్చర్యంగా అడిగింది మాయ.

"సెక్స్‌కి మించిన కామెడీ యేముంది" నవ్వుతూ అన్నాడు నిఖిల్.

వో రెండు జోక్స్ చెప్పి దీప్తి, "నిఖిల్, మన బ్యాచ్‌లో జాయినయినప్పుడు యుఎస్ పంపిస్తానన్నారు కదా. మళ్ళీ ఆ మాటే మాట్లాడట్లేదు వాళ్ళు. వాళ్ళు మనల్ని పంపిస్తారా... పంపించరా... వేరే చోట ట్రై చేస్కుంటే మన సాలరీసైనా పెరుగుతాయి కదా. డబ్బులే సరిపోట్లా... నా క్రెడిట్ కార్డ్సు కాకుండా దిలీప్, శశాంక్ కార్డ్సు కూడా స్వాప్ చేసేశా" అంది.

"అరె... నేనదే అనుకొంటున్నా. నీకెట్లా తెలిసింది" ఆశ్చర్యపోతూ అడిగింది మాయ.

"వో మైడియర్ పింక్ మార్బుల్, మేం కాస్త సీనియర్స్‌మి కదా," అన్నాడు నిఖిల్.

***

యింటి ముందు నిలబడి యిండికా కోసం యెదురు చూస్తుండగా, నిఖిల్ నుంచి ఫోన్. "యే కలర్ డ్రెస్ వేస్కున్నావ్" అడిగాడు.

"వైన్ రెడ్... విత్ లైట్ గ్రీన్ కాంబినేషన్."

"నేనీరోజు రావట్లా" అన్నాడు నిఖిల్.

"యెందుకు"

"జ్వరం"

"అరె... యెంతుంది..." కంగారుగా అడిగింది.

"వన్ నాట్ ఫోర్"

"వ్వాట్?"

"వన్ నాట్ ఫోర్. మళ్ళీ అరవకు... వొక మూడు నాలుగు రోజుల్లో తగ్గిపోతుందన్నారు. యీ జ్వరమేమోగాని నిన్ను మూడు రోజులు చూడకపోవటం నిజంగా కష్టం. ఐ మిస్ యూ బేబీ."

యింతలో యిండికా వచ్చి ఆగింది.

"క్యాబ్ వచ్చింది... టేక్ కేర్, రేపెలాగోలా చూట్టానికి వస్తా... యెక్కడికి రాను" కార్లో యెక్కుతూ అంది.

కూర్చుంటూ లోపలున్న నిఖిల్‌ని, తన చేతిలో ఫోన్‌ని మార్చి మార్చి చూస్తుంటే దీప్తి, సందీప్, నిఖిల్ వొకరినొకరు చరుచుకొంటూ నవ్వారు.

"నీతో యెక్కువసేపు గడపొచ్చని సందీప్‌ని పికప్ చేసే పాయింట్ దగ్గరకెళ్ళిపోయా... నిన్ను చూడకుండా మూడు రోజులా" నిఖిల్ అంటుంటే మాయ చిరుకోపంగా నవ్వింది.

"న్యూ పెర్‌ఫ్యూమా" కన్నుగీటుతూ కొంటెగా అడిగాడు సందీప్. చాలా విషయాలకి ముందు అలా కన్ను గీటటం అతనికి అలవాటుగా మారిపోయింది.

"వూఁ... నిన్న నువ్వు కొనిచ్చిందే" కొంచెం వెటకారం స్ఫురిస్తున్న స్వరంతో అంది దీప్తి.

"నేనింకా మీ ఫ్లోర్ లీడర్ శిరీష యిచ్చిందేమో అనుకొన్నా..." అంటూ యేదో గుర్తొచ్చినట్టు భుజాలు యెగరేస్తూ నవ్వుతూ అంటున్న సందీప్‌ని కుతూహలంగా.

"యెందుకలా నవ్వుతున్నావ్... యేం మళ్ళీ నీకో డోస్ యిచ్చిందా... యీ మధ్య నీ కాల్స్ యావరేజ్ టైమ్‌ని బాగా మానిటర్ చేస్తున్నట్టుందిగా... మేడమ్‌ని ప్రసన్నం చేసుకొనే మంచి ఐడియా ఇస్తా. రెండు రింగ్‌టోన్స్ లంచమిచ్చుకో" చిన్నగా నవ్వుతూ అంది దీప్తి.



కథా నిలయం
శ్రీకాకుళం

"అబ్బా యేం చేస్కుంటావ్ అన్ని రింగ్‌టోన్స్. సందీప్ సరిగ్గా పనిచేయమని చెప్పకుండా శిరీషా మేడమ్‌కి లంచమిమ్మంటావేంటి. మంచామె" అంది మాయ.

"నాకో డౌట్. నువ్వెపుడూ శిరీషా మేడమ్‌ని సపోర్ట్ చేస్తావేంటి... మీ యిద్దరి మధ్యా ఆ కెమిస్ట్రీ వున్నట్టే వుంది" కనురెప్పలు చిట్లిస్తూ ఫకాలని నవ్వుతూ అన్నాడు సందీప్.

"యేమంటున్నావ్" ఆత్రంగా అడిగింది దీప్తి.

"యే రింగ్‌టోన్స్ నీకివ్వక్కర్లా. ఆవిడ నా వైపింక రాదు" అన్నాడు సందీప్.

"సీక్రెట్... యేంటది" అడిగింది దీప్తి.

"యింటర్‌నెట్ సర్ఫింగ్ చేస్తోంటే విండోస్ క్లోజ్ చేసే టైమ్ కూడా యివ్వకుండా చప్పున శిరీష్‌గారి కాబిన్ లోపలికెళ్ళా నిన్న రాత్రి. మీకు తెల్సా తనేం సర్ఫింగ్ చేస్తోందో" అంటూ పకపకా నవ్వాడు సందీప్.

"హౌ టు లూజ్ వెయిట్" అన్నాడు నిఖిల్.

"ఆవిడ తగ్గాల్సిన మూడు కేజీల కోసం నెట్ యెందుకు. ఆ వేడివేడి పిజ్జాస్ తగ్గిస్తే చాలు" నవ్వుతూ అన్నాడు సందీప్.

"వూహూ...'

"కౌన్ బనేగ కరోర్‌పతి స్టైల్ మాని యేం చేస్తుందో చెప్పు" విసుగ్గా అంది దీప్తి.

"యా వీకెండ్‌కి బీర్ స్పాన్సర్ చేస్తావా... చెప్పేస్తా" అడిగాడు సందీప్.

"యింతోటి బోడి క్విజ్‌కి నీకో బీర్ కూడానా... మనీ వేస్ట్" అంది దీప్తి.

కనురెప్పలు వాల్చి తలను సీటుకి ఆన్చిన మాయని చూస్తూ, "యేంటి వుదయమంతా నిద్రపోలేదా" అడిగింది దీప్తి.

మాయ కనురెప్పలు తెరుస్తూ, "నిద్ర పోట్లా" అంది.

"మాయా... పోనీ నీకు చెప్తాను, నువ్వు స్పాన్సర్ చేస్తావా" ఆమె వేపు తల తిప్పుతూ అన్నాడు సందీప్.

"మాయాకా... తనకసలు యే విషయం మీదా యింట్రెస్టే వుండదు. ట్వెన్టియత్ సెంచరీలో పుట్టాల్సింది" తన జోక్‌కి తనే గట్టి నవ్వుకొంటూ అంది దీప్తి.

ఆ నవ్వుకి మాయకి లోలోపల కాస్త చికాకుగా అనిపించినా పైకేమీ కన్పించనివ్వకుండా, "డన్" అంది.

వెంటనే దీప్తి పోటీగా, "యే మొద్దు నేనే యిస్తా... నాకే చెప్పు" అంది.

"చెప్పేస్తా. యిద్దరూ యివ్వండి. లెస్బియన్ సైట్స్... తను లెస్బియన్ అనుకుంటా. మాయ అంటే యేదో వుంది. అందుకే మాయకి స్పెషల్ ట్రీట్‌మెంట్" తిరిగి కన్ను గీటుతూ అన్నాడు సందీప్.

"గుడ్... అబ్బాయిలేంటి, అమ్మాయిలకీ నచ్చుతుంది యీ పింక్ మార్బుల్" నవ్వుతూ అన్నాడు నిఖిల్.

"వో... అందుకే ఆవిడ పెళ్ళి చేస్కోలేదా" కొత్తగా దేన్నో కనిపెట్టినట్టు అంది దీప్తి.

వాళ్ళిద్దరూ గట్టిగా నవ్వుతూ వుంటే, "వేరే వాళ్ళ గురించి యేంటా మాటలు..." చికాగ్గా అంది మాయ.

"కూల్ బేబీ..." నవ్వుతూ అన్నాడు నిఖిల్.

కాల్ సెంటర్ రాగానే యెవరి వర్క్‌స్టేషన్‌కి వాళ్ళు వెళ్ళిపోయారు.

***

ఆరోజు క్వాలీస్ వచ్చింది.

వెంకీ వెనక్కి తిరిగి, "మేడమ్ యీరోజు అనిత మేడమ్‌ని కూడా మనమే పికప్ చేస్కోవాలి. యివాళొక వెహికల్ రాలేదు. మీ ముగ్గురూ కొంచెం యెడ్జెస్ట్ అవ్వాలి" నమ్రతగా చెప్పాడు.

"ముగ్గురం వెనకాలా... నా బట్టలు నలిగిపోతాయ్" అంది దీప్తి.

జీన్స్‌పై వొంటికి అతుక్కుపోయిన లేత గులాబిరంగు పొట్టి టాప్ వున్న దీప్తిని చూస్తూ, "చీరో చుడీదారో కాదు కదా నలిగిపోటానికి.

"చెప్పేస్తా. యిద్దరూ యివ్వండి. లెస్బియన్ సైట్స్... తను లెస్బియన్ అనుకుంటా. మాయ అంటే యేదో వుంది. అందుకే మాయకి స్పెషల్ ట్రీట్‌మెంట్" తిరిగి కన్ను గీటుతూ అన్నాడు సందీప్.
"గుడ్... అబ్బాయిలేంటి, అమ్మాయిలకి నచ్చుతుంది యీ పింక్‌మార్బుల్" నవ్వుతూ అన్నాడు నిఖిల్.

అయినా అనితకి యెంత ప్లేస్ కావాలి. నీలా కాదు కదా వెరీ స్లిమ్..."

"యేం... యేంటి యివాళ అనితని స్లిమ్ అంటున్నావ్. మొన్నేమో ప్రియ హాటన్నావ్... యింతకీ నువ్వెవరికి లైనేస్తున్నావ్."

రింగ్‌టోన్స్ పెర్‌ఫ్యూమ్స్, స్పైసీ, పిజ్జా, కోక్, ఎస్ఎంఎస్, బీర్ వాళ్ళకెప్పుడూ యివే మాటలు. యెవ్వరితో సంబంధం లేకుండా ఆఫీస్‌కి వెళ్ళాలంటే అదెక్కడో దూరంగా వుంది. కాల్‌సెంటరిచ్చే క్యాబే సేఫ్.

ఆగిన కార్లోకి యెక్కిన అనిత, "హాయ్," అంది.

ఆమెకందరూ 'హలో' చెప్పారు. వీళ్ళని దాటుకొని కొన్ని కార్లు రయ్... రయ్...మని వెళ్తూనే వున్నాయ్. అక్కడ పనిచేసేవాళ్ళని టైంకి చేర్చే హడావుడిలో వున్నాయి కార్లన్నీ.

"మీ టీమ్‌లో నిషా వుండాలి కదా... హౌ ఈజ్ షి," అడిగాడు నిఖిల్.

"తనిప్పుడు యిక్కడ లేదు. విశాల్ పనిచేసే కంపెనీకి వెళ్ళిపోయింది" అంది అనిత.

"అరె యెప్పుడు... పోయిన వారం చూశానే, చెప్పనే లేదు" ఆశ్చర్యంగా అన్నాడు నిఖిల్.

"నీకు చెప్పటానికి తనకే తెలీదు కదా... అక్కడ బాగా రిక్వైర్‌మెంట్ వుందని విశాల్ చెప్పాడు. ఫిఫ్టీ పెర్సెంట్ హైక్ ఆఫర్ చేశారు. యిక్కడ రిలీవ్ అవ్వాలంటే త్రీ మంత్స్ నోటీస్ కదా. యిక్కడ రిలీవింగ్ ఆర్డర్స్ లేకపోయినా పర్లేదన్నారు. జస్ట్ బ్యాంక్ స్టేట్‌మెంట్ చూపించమన్నారు. అందులో సాలరీ డిపాజిట్ వుంటుంది కదా. అది చాలన్నారంట."

"జంప్... ఫిఫ్టీ పర్సంటా. అక్కడ హెచ్.ఆర్.విశాల్ కదా. నేను విశాల్‌కి చాలా రింగ్‌టోన్సిచ్చా. నాకివ్వలేందేంటి ఆఫర్... నేనడుగుతా యేదైనా వోపనింగ్ వుందేమో..." అంది దీప్తి.

"అబ్బా ఈ రింగ్‌టోన్స్ అంత యింపార్టెంటయితే నీకివ్వకుండా ఆఫర్ నిషాకెందుకిచ్చాడు... సెల్ ప్రెజెంట్ చేసింది తెలుసా అతని బర్త్‌డేకి. అయినా యిక్కడుంటే యుఎస్ పంపిస్తారు కదా... అప్పుడింకా బెటర్ ఛాన్సస్ వుంటాయి కదా" అన్నాడు నిఖిల్.

"అరె వాళ్ళు కూడా నిషాని పాస్‌పోర్ట్ వుందా యుఎస్ పంపిస్తామన్నారట" అని నవ్వి, "చాలా కంపెనీస్ యిప్పుడు రిలీవింగ్ ఆర్డర్స్ అడగట్లేదు, యుఎస్ పంపిస్తామంటున్నారు... లాట్ ఆఫ్ స్కేర్సిటీ వుందే మాన్ పవర్‌కి. చాలా మైగ్రేషనుంది" అంది అనిత.

"యే బాస్ యెక్కడైనా ఆపు. కోక్ తీసుకుందాం" అన్నాడు నిఖిల్.

వెంకీ కొంచెం ముందుకు పోనిచ్చి చిన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ముందు కారాపాడు. కోక్, పిజ్జా తీస్కొని వచ్చాడు నిఖిల్. కార్లో వున్న అందరూ వొక్కొక్క పీస్ తీసుక్కున్నారు. యిలోగా కాల్‌సెంటర్ కాంప్లెక్స్ వచ్చింది.

అక్కడ్నుంచి యెవరి వర్క్ స్టేషన్స్‌కి వాళ్ళు వెళ్ళిపోయారు. మాయ ఎదురుగా నిఖిల్, నిఖిల్ పక్కన దీప్తి. కాల్స్ రావటం మొదలయ్యాయి. అందరూ వాళ్ళ వాళ్ళ అమెరికన్ పేర్లలో యిమిడిపోయి నేర్చుకొన్న అమెరికన్ యాక్సంట్‌తో చకచకా కాల్స్‌ని ఆన్సర్ చేస్తున్నారు.

***

అప్పుడప్పుడూ ఎస్ఎంఎస్‌లు పంపడం, క్యాబ్‌లో మాట్లాడడం, డే టైమ్‌లో కూడా ఫోన్ చేస్తుండడం, వీకెండ్స్‌లో పార్టీస్‌కి వెళ్ళడం... అలా నిఖిల్‌లో చాలా తొందరగా స్నేహం కుదిరిపోయింది మాయకి. రకరకాల జోక్స్... కొత్త వుద్యోగాలెక్కడ దొరుకుతాయి, సాలరీలు యెలా పెరుగుతాయి... యుఎస్ ఎలా వెళ్ళటం, రాత్రంతా పనిచేయటం, మధ్యాహ్నం దాకా నిద్రపోవటం, లేచి కాస్త తిని కాసేపు చదువుకొని మళ్ళీ నిద్రపోవటం, గురువారం రోజు బాబా గుడికి, అప్పుడప్పుడు మంగళవారం ఆంజనేయస్వామి గుడికి వెళ్ళటం. చాలామంది శనివారం మధ్యాహ్నం బ్యూటీపార్లర్‌కి, సాయంత్రం పబ్స్‌కి వెళుతుంటారు.

నీవెందుకు పబ్‌కి, పార్టీస్‌కి రావని అడుగుతుంటాడు నిఖిల్ మాయని.

ఆరోజు నిఖిల్ క్యాబ్‌లో మానెయ్, నా వెహికిల్ తెస్తా, కలిసి వెళ్దాం అన్నాడు. అలా అప్పుడప్పుడు క్యాబ్ మిస్ చేసి అతని వెహికిల్ మీద వెళ్ళటం... అలా వెళ్ళటం అక్కడ మామూలే. వొక్కోసారి డ్యూటీ అయిపోయినా ఆ బైటే మాట్లాడుతుండటం. మధ్యలో వొకసారి వెళ్ళి అమ్మమ్మ, తాతయ్యలను చూసొచ్చింది మాయ.

వోరోజు నిఖిల్ అడిగాడు, "మనది వుత్త ఫ్రెండ్‌షిప్పేనా, అంతకంటే ఫన్ లేదా" అని అడిగాడో రోజు.

"అంటే..."

"కొంచెం క్లారిటీ వుండాలిగా మనిద్దరికీ. నువ్వు యెమోషనల్‌గా వుంటావు వొక్కోసారి. యిప్పుడు యే ఫీల్డ్‌లో వున్న గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ కామన్ కదా" అన్నాడు నిఖిల్.

"మరి పెళ్ళి" అడిగింది.

"నిన్ను పెళ్ళి కూడా చేస్కోవచ్చు. నువ్వు అందంగా వుంటావ్... బట్ పెళ్ళి లాంగ్‌టర్మ్ కమిట్‌మెంట్ కదా! యీలోగా లైఫ్‌ని యెంజాయ్ చేద్దాం" అన్నాడు నిఖిల్.

"వో మొద్దు... లేట్ నైట్ పార్టీస్‌కి వస్తావా" అడిగాడు.

లేట్ నైట్ పార్టీస్ యెలా వుంటున్నాయో అంతో యింతో తెలియటంతో, "నువ్వు అంతవరకేనా యింకేమైనా, సీరియస్‌నెస్ వుందా యీ ఫ్రెండ్‌షిప్‌లో" అడిగాడు.

"వో లాంగ్ కమిట్‌మెంట్... పెళ్ళి... నో వే. యింకా నా కెరీర్‌కే దారి దొరకలేదు. యం.బి.ఎ. పూర్తవ్వాలి. శాప్ అవ్వాలి. యుఎస్ వెళ్ళాలి. వో నాలుగైదేళ్ళు వర్క్ చేయాలి... అప్పుడు పెళ్ళి ఆలోచన" అన్నాడు.

"అప్పుడైనా నీ ఛాయిస్ యెవరు" అన్నాడు.

"తెలీదు... అసలీ చాదస్తం యేంటి నీకు. పార్ట్‌నర్‌గా ఆలోచిస్తావ్... వో మై డియర్ వోల్డ్ లేడీ నీ అందం, అమాయకత్వం నీతో లాంగ్ టర్మ్‌కి కమిట్ అయినా పర్లేదంటుంది నా మనసు" అన్నాడు.

"లైఫ్‌లో ఫన్‌ని యెంజాయ్ చేద్దాం" అంటూ ఆమె భుజాలచుట్టూ చేతులేసి 'పింక్ మార్బుల్' చెవిలో గుసగుసగా అంటూ పెదాల వైపు అతని పెదవులు రాబోతుంటే ఆమె అతన్ని విదిలించింది.

"యేంటిది" అసహనంగా అన్నాడు.

"నో" స్థిరంగా, స్పష్టంగా చెప్పిందామె.

అప్పటి నుంచి నిఖిల్ మాట్లాడ్డం మానేశాడు. కనిపించినప్పుడు హలో చెప్పినా, చూపులు తిప్పుకొని వెళ్ళిపోతున్నాడు.

క్యాబ్‌లో కూడా రావట్లా. ప్రియతో కనిపిస్తున్నాడు. యిప్పుడు వాళ్ళిద్దరూ స్నేహితులని అందరికీ అర్థమౌతూనే వుంది.

***

కిరణ్ కొత్తగా చేరాడు. మా క్యాబ్‌లోనే వస్తున్నాడు. అతను, మాయ మాట్లాడుకోవటం నిఖిల్‌కి నచ్చలేదు. అతన్ని, నన్ను మరో యిద్దరిని ట్రైనింగ్ కోసమని యుఎస్ పంపిస్తున్నారు. అక్కడ నుంచొచ్చాక మేం యిక్కడ వాళ్ళని ట్రైన్ చెయ్యాలి. దీప్తికి రాలేదని బాధపడింది. వారం రోజుల్లో మరో కంపెనీలో జాయిన్ అయిపోయింది. రిలీవింగ్ ఆర్డర్ కూడ తీసుకోలేదు.

పోయిన శనివారం నిఖిల్ ఫోన్ చేశాడు. 'బైటికి వెళ్దాం' అన్నాడు. వెళ్ళటం యిష్టంలేక వెళ్ళలేదు. ఆరోజు చాలాసార్లు ఫోన్ చేశాడు. అతను అంతగా బైటికి రమ్మని పిలవటం ఆశ్చర్యంగా వుంది. ఆ శనివారం నిఖిల్‌తో కాఫీ డేకి వెళ్ళింది మాయ.

"కిరణ్‌తో స్నేహం మానేయ్" అడిగాడు నిఖిల్.

"ఎందుకు" కాఫీ సిప్ చేస్తూ అడిగింది మాయ.

"నువ్వు నా పింక్ మార్బుల్. మరొకరితో క్లోజ్‌గా వుండటం నాకు నచ్చదు" అన్నాడు.

ముందు మనం ఫ్రెండ్స్‌మి. నేనంటే యిష్టమన్నావ్. నీతో చనువుగా వుండమన్నావ్. పెళ్ళిలాంటి లాంగ్‌టర్మ్ కమిట్‌మెంట్స్ యిష్టం లేదన్నావ్. నువ్వు ఫన్ కావాలనుకున్నావ్. నాకిష్టం లేదనగానే నువ్వు నాతో మాట్లాట్టం మానేశావు. కనీసం పలకరించటం కూడా లేదు. అన్ని నిర్ణయాలూ నీవే. యిప్పుడేమో నేను మరొకరితో మాట్లాడకూడదని ఆర్డర్ చేస్తున్నావ్. భరించలేనంటున్నావ్. అసలు నువ్వు మాట్లాడుతుందేంటో నీకర్థమవుతోందా.

"యిదేం పొసెసివ్‌నెస్ నిఖిల్. ముందు మనం ఫ్రెండ్స్‌మి. నేనంటే యిష్టమన్నావ్. నీతో చనువుగా వుండమన్నావ్. పెళ్ళిలాంటి లాంగ్‌టర్మ్ కమిట్‌మెంట్స్ యిష్టం లేదన్నావ్. నువ్వు ఫన్ కావాలనుకున్నావ్. నాకిష్టం లేదనగానే నువ్వు నాతో మాట్లాట్టం మానేశావు. కనీసం పలకరించటం కూడా లేదు. అన్ని నిర్ణయాలూ నీవే. యిప్పుడేమో నేను మరొకరితో మాట్లాడకూడదని ఆర్డర్ చేస్తున్నావ్. భరించలేనంటున్నావ్. అసలు నువ్వు మాట్లాడుతుందేంటో నీకర్థమవుతోందా. నీతో క్లోజ్‌గా వుండటం యిష్టం లేదన్నంత మాత్రాన నేనింకెవరితో మాట్లాడకూడదా... ఫన్‌గా వుండటం... యిదంతా వొదిలేసి, కనీసం మనం పరిచయస్తులుగానైనా వుందాం" మృదువుగా చెప్పింది.

మాయా, అసలు నువ్వు మరొకరితో మాట్లాట్టమే నాకిష్టం వుండదు. కిరణ్, నువ్వు ఫ్రెండ్స్‌లా వున్నారు. మాట్లాట్టం మానేయ్."

"అసలు మనందరికీ తెలుసు, యీ జాబ్స్‌లో మనం పర్మనెంట్‌గా వుండమని. యింకొక చదువులోకో, కెరియర్‌లోకో వెళ్ళే టైమ్‌లోనే చేస్తుంటామని. యిక్కడి పరిచయాలు, స్నేహాలు యెక్కువ కాలం కొనసాగవని, మన కెరియర్ మారినప్పుడో, వేరే చదువుకు వెళ్ళినప్పుడో మన ఫ్రెండ్స్ కూడా మారిపోతుంటారని మనకు తెలుసు. నువ్వెందుకంత పొసెసివ్‌గా ఫీలవుతున్నావ్. అది నీకూ, నాకూ కూడా యిబ్బందిగానే వుంటుంది. నువ్వికనుంచి సరిగ్గా ఆలోచిస్తావని, మంచి ఫ్రెండ్‌గానే వుంటావనుకొంటున్నా" అంది మాయ.

నిఖిల్ యేం మాట్లాడకుండా చెపుతున్న ఆమెనే చూస్తున్నాడు.

మాయ చెప్పిన విషయాలన్నీ నెమరేసుకొంటూ శైలజ యెయిర్‌పోర్ట్‌కి చేరింది.

కరెక్ట్ టైమ్‌కే వచ్చిన ఫ్లయిట్ నుంచి ఆదుర్దాగా బయటికొచ్చిన జానకిగారు, "యేమైందమ్మా శైలూ..." అని అడిగారు.

"శనివారం మధ్యాహ్నం బైటికెళ్ళింది. రాత్రైనా రాలా. ఫ్రెండ్స్ యిళ్ళకెళ్ళే అలవాటు లేదు మాయకి... తన మొబైల్ ఆఫ్ చేసుంది... యెవరి నెంబర్స్ తెలీవు. ఉమక్క, బావ నెక్ట్స్ ఫ్లెయిట్‌లో వస్తున్నారా" అంది శైలజ.

"మొబైల్ ఫోన్స్ కదా... యెవరి నెంబర్స్ వారి దగ్గరే వుంటాయ్" అన్నారు జానకిగారు.

"తెల్లారినా రాలేదు... యెప్పుడూ యిలా జరగలా. తను యెక్కడికెళ్ళినా యెక్కడికెళ్ళింది, యెప్పుడొస్తుంది చెప్తుంది. చాలా పద్ధతిగా వుంటుంది మాయ. యింకా నా కూతుర్లే యెక్కడికెళ్తున్నారో చెప్పరు, యెప్పుడొస్తారో చెప్పరు. అడిగితే కోపమొస్తుంది" అంది శైలు.

"పోలీస్ కంప్లెయింట్ యిచ్చారా" అన్నారు సూర్యనారాయణగారు.

"యివ్వలేదండీ... మీరొచ్చాక మాట్లాడిద్దామని..." అంది శైలు.

యింటికొచ్చారు. పావని, పల్లవి, సుదర్శన్ హాల్లో కూర్చొనున్నారు.

"నాన్నగారు పోలీస్ కంప్లయింట్ యిద్దామంటున్నారు" అంది శైలు.

"యిచ్చేయచ్చు కానీ కనిపించనిది ఆడపిల్ల. మనకిద్దరు ఆడపిల్లలున్నారు. మాయ యే బాయ్‌ఫ్రెండ్‌తో యెక్కడికైనా వెళ్ళుండొచ్చు కదా" అన్నాడు సుదర్శన్.

"మాయకి ప్రస్తుతం బాయ్‌ఫ్రెండ్స్ యెవరూ లేరు. కిరణ్ అని ఫ్రెండ్ వున్నాడు. కిరణ్‌ని వొకసారి కాంటాక్ట్ చేద్దాం" అంటూ, "ఈరోజు హాలిడే కూడా" అంది శైలజ.

"పోలీస్ కంప్లెయింట్ యిస్తే మంచిది. కంప్లెయింట్ యివ్వటం వలన పరువు పోతుందనే ఆలోచన అనవసరం. మన దగ్గర యెవ్వరి అడ్రస్‌లు లేవు. ఫోన్ నెంబర్స్ లేవు. క్లోజ్‌లీ కనెక్టడ్ నెట్‌వర్క్‌లో వున్నాం కదా. పోలీసులే యేదో వొకలా మాయని ట్రేస్ చేస్తారు" అన్నారు జానకి.

సుదర్శన్ అయిష్టాన్ని పెద్దగా పట్టించుకోకుండా శైలజ కంప్లయింట్ యివ్వడానికి తల్లితో బయలుదేరింది.

గత్యంతరం లేనట్టు సుదర్శన్ వాళ్ళ వెంట వెళ్ళాడు.

'మీకెవరి మీదైనా అనుమానం వుందా"

అడిగారు పోలీస్‌స్టేషన్లో.

"మాకేం తెలియదు కదా అనుమానపడటానికి" అన్నాడు సుదర్శన్.

తర్వాత రోజు మధ్యాహ్నానికి పావని కిరణ్ నెంబర్ సంపాదించి, అతనికి ఫోన్ చేసింది.

"కనిపించట్లేదా... నేను నిన్నా మొన్నా తన కోసం ట్రై చేశా. మొబైల్ ఆఫ్ చేసి వుంది" అన్నాడు కిరణ్.

"మా యింటికోసారి రాగలరా" అడిగింది పావని.

"వస్తా కానీ నిజంగానే మాయ గురించి నాకేం తెలీదు" కాస్త భయం అతని స్వరంలో.

"మీకు తెలుసని కాదు... మీతో మాట్లాడటం వల్ల యేమైనా క్లూ తెలుస్తుందేమోనని" అంది పావని.

"సరే వస్తా" అన్నాడు కిరణ్.

కిరణ్ శైలజ యింటికొచ్చేసరికి అందరూ అతనికోసం హాల్‌లో వెయిట్ చేస్తున్నారు. సమయం గడుస్తున్నకొద్దీ అందరిలోనూ ఆదుర్దా పెరిగిపోతూనే వుంది. కళ్ళనీళ్ళు పెట్టుకొంటూనే వున్నారు.

"యేమైనా గొడవలు జరిగాయని చెప్పిందా..." అడిగారు జానకిగారు.

"లేదండీ..." అన్నాడు కిరణ్.

"అసలెక్కడికెళ్తానని బయలుదేరింది" శైలజని అడిగారు జానకి.

"తను బైటికెళ్ళే టైంలో నేను ఫోన్‌లో మాట్లాడుతున్నా. యిప్పుడే వస్తా పిన్నీ అంది... చేతిలో ఫోనుంది" అంది శైలజ.

యింతలో మాయ తల్లిదండ్రులొచ్చారు. ఉమ జానకిగారిని చూడగానే వలవలా యేడ్చేసింది. ఆమెని వూర్కోపెడుతుండగా పోలీసుల నుంచి ఫోన్.

'నా తర్వాత వచ్చిన కిరణ్‌కి యుఎస్ ఛాన్సు వచ్చింది. యెలా, నీ వల్లే. నీకూ శిరీష్ మేడమ్‌కి రిలేషన్‌షిప్ వుండటం వల్ల. నువ్వు నన్ను ఛీట్ చేశావ్... ఆ రిలేషన్‌షిప్‌తోటే నాకూ ఛాన్స్ యిప్పించు' అని, 'కిరణ్‌ని వదిలేసెయ్. నాకు యుఎస్ వెళ్ళే ఛాన్స్ రాకపోతే కిరణ్‌కీ ఆ ఛాన్స్ వుండకూడదు' అంటూ బాగా అరిచాడు.

"మాయ హాస్పిటల్‌లో వుంది" చెప్పారు పోలీసులు.

"యేంటి యాక్సిడెంటా" అడిగింది పావని.

పోలీసులు యేమీ మాట్లాడలా. హాస్పిటల్‌కి రమ్మన్నారు. అందరూ కలిసి హాస్పిటల్‌కి వెళ్ళారు. యింటెన్సివ్ కేర్‌లో వున్న మాయని చూడగానే అందరి కళ్ళలో ఆనందమూ బాధ కలిసిన నీళ్ళు తిరిగాయి. అప్పటికే మీడియావాళ్ళు యేం జరిగిందో తెలుసుకోవాలని ప్రయత్నిస్తూనే, మరోపక్క 'హాస్పిటల్లో కాల్‌సెంటర్ వుద్యోగి' అని వార్తలిస్తూనే వున్నారు. ఫ్యామిలీ మెంబర్స్ వచ్చారు అనగానే వాళ్ళని మాట్లాడించడానికి పోటీపడ్డారు. యెవ్వరూ మాట్లాడలేదు. వో రిపోర్టర్ గౌరిని, శైలజని పదేపదే అడుగుతూ వుంటే, 'మాయ యింటికొచ్చాక మాట్లాడుదువుగానమ్మా' అని మృదువుగా చెప్పారు.

"మాయని హాస్పిటల్‌లో యెవరు జాయిన్ చేశారు" అడిగారు సుదర్శన్ పోలీసులని.

"హాస్పిటల్‌కి 108 అంబులెన్స్ తీసుకొచ్చింది. వాళ్ళకి ఆమెని వూరవతల రోడ్డు పక్కన చూసినవాళ్ళు చెప్పారట" అన్నారు వాళ్ళు.

మాయ నుంచి స్టేట్‌మెంట్ తీసుకోవాలని పోలీసులు ప్రయత్నిస్తూ వున్నారు. ఆమె మాట్లాడడం లేదు.

ఆరోజు ఆమె శైలజని, ఉమని, జానకిగారిని లోపలికి పిలిచింది.

"నిఖిల్ అర్జంటుగా రమ్మని యింటి ముందు వున్నానంటే బైటికెళ్ళా... రెస్టారెంట్లో కూర్చొని మాట్లాడదామని తను తీస్కొచ్చిన కారెక్కమన్నాడు. నే వెళ్ళా... అంతే ఆపకుండా వూరవతలకి తీసుకెళ్ళాడు. 'నా తర్వాత వచ్చిన కిరణ్‌కి యుఎస్ ఛాన్సు వచ్చింది. యెలా, నీ వల్లే. నీకూ శిరీష్ మేడమ్‌కి రిలేషన్‌షిప్ వుండటం వల్ల. నువ్వు నన్ను ఛీట్ చేశావ్... ఆ రిలేషన్‌షిప్‌తోటే నాకూ ఛాన్స్ యిప్పించు' అని, 'కిరణ్‌ని వదిలేసెయ్. నాకు యుఎస్ వెళ్ళే ఛాన్స్ రాకపోతే కిరణ్‌కీ ఆ ఛాన్స్ వుండకూడదు' అంటూ బాగా అరిచాడు. దారంతా తాగుతూనే వున్నాడు. పైగా రాష్‌గా డ్రైవ్ చేస్తున్నాడు. ఆ టైంలో అతనితో మాటలు పెట్టుకొంటే పరిస్థితి మరింత పాడవుతుందని కూల్... కూల్... అని చెప్తూనే వున్నాను. అతను నా మాటలు వినట్లా. అతని ధోరణి అతనిదే. యేం జరిగిందో యేం జరగబోతోందో వూహించకముందే అతను నన్ను బైటికి తోసేశాడు... అప్పటికే చీకటి పడిపోయింది బాగా. ఆ తర్వాత యేమైందో నాకు తెలీదు. వూరవతల కెళ్ళాక, వో నిర్మానుష్యమైన ప్లేస్‌లో నేను కూర్చున్నవైపు డోర్ లాక్ తీసి బైటికి తోసేశాడు" అని చెప్తున్న మాయ కళ్ళల్లో తడి.

మాయ తిరిగి తనని తాను కూడగట్టుకొంటూ, "యీ విషయం పోలీసులకి చెపితే నిఖిల్‌ని పనిష్ చేస్తారు... పింక్ మార్బుల్ అని నన్నెంతో ముద్దు చేసే నిఖిల్‌కి నాపై యింత కసెందుకుందో... యింత జరిగాక కూడా అతని పేరు చెపితే అతన్ని శిక్షిస్తారు అన్న ఆలోచనే బాధ కలిగిస్తోంది. అందుకే పోలీసులకి యేమీ చెప్పలేకపోతున్నాను" అంది మాయ బాధగా.

వింటున్న ముగ్గురికీ నోట మాట రాలేదు.

"యిష్టపడిన అమ్మాయి పట్ల యింత కక్షగా వుండటమేంటి... మాయ అప్పుడప్పుడు షేర్ చేసుకొనే విషయాలు వింటుంటే యిప్పటి పిల్లలకి యే యిన్‌హెబిషన్స్ లేకుండా మాట్లాడుకోటం వచ్చు... వొకప్పుడు యేవైతే నిషిద్ధ పదాలు, పనులు అనుకొనేవారో వాటన్నిటిని అధిగమించిన వాళ్ళు వీళ్ళు, అనుకొనేదాన్ని" అంది శైలజ.

"కానీ యిప్పుడు నువ్వు చెప్తుంటే వాళ్ళు అనుకున్నదాంట్లో యేదైనా చిన్న తేడా వస్తే యింత కసిగా ప్రవర్తించడం, వూహించలేకపోయా... అక్కడో యిక్కడో యేవో వింటూ వుంటాం కాని యిలా నా కళ్ళముందే జరగటం నిజంగా నమ్మలేకపోతున్నా... ఆశ్చర్యంగా వుంది" అంది ఉమ.

"అస్సలు యేం పట్టనట్టు, యే యెమోషన్స్ లేనట్టు అరక్షణంలో స్నేహాన్ని, ప్రేమని దులపరించుకోవటం యెంత ప్రమాదమో... స్నేహం, కెరియర్ పట్ల యింత దుర్మార్గంగా వుండటం కూడా అంతే ప్రమాదం. బాగా చదువుకొని యెంతో నవనాగరిక వాతావరణానికి యెక్స్‌పోజ్ అయినవాళ్ళు కూడా యిలా ప్రవర్తించడం నిజంగా నన్ను భయపెడుతోంది" అన్నారు జానకి.

ఆమెలో ఆమె మాట్లాడుకుంటున్నట్టుగా మాట్లాడుతున్న జానకిగారు వొక్కసారి స్పృహలోకి వచ్చినట్టు, "మాయా, అతనికి శిక్ష పడటం పడకపోవటం... అదంతా తర్వాత... మనుషులు మనుషుల్ని ప్రేమించటాన్కి యేం చేయాలి, మనుషుల్ని యెంతో దగ్గర చేస్తుందనుకొన్న నీ సెల్‌ఫోన్ కూడా ఆ టైంలో యెందుకూ పనికిరాని వస్తువే అయింది. మా కాలంలో కూడా ప్రేమించుకొనేవాళ్ళం. స్నేహాలు వుండేవి, వొక్కోసారి వేరేవాళ్ళతోటే పెళ్ళిళ్ళయ్యేవి. కానీ మేమెప్పుడూ యింత కసిని చూడలా, యెవరి జీవితాల్లో వాళ్ళు కంటిన్యూ అవుతూ వున్నా వొకరిపట్ల వొకరికి అభిమానముండేది. యెక్కడైనా వుంటే యేదో చిరుకోపమో, అక్కసో వుండేది. యిదేంటి" బాగా డిస్టర్బ్ అవుతూ అన్నారు జానకి.

మాయ వాళ్ళనే చూస్తూ వుంది.

***

"యింకా వుద్యోగమొద్దు... యెమొద్దు. మన వూరెళ్ళిపోదాం," అన్నారు సూర్యనారాయణ.

యిన్ని గొడవలు జరిగాక మాయ రెస్పాన్సిబులిటీ తీసుకోటానికి సుదర్శన్‌కి భయంగా వుంది.

"నాతో వచ్చెయ్" మాయని తల్లిదండ్రులిద్దరూ పిలిచారు.

వొకతన్ని ముందు ప్రేమించింది. అతని కళ్ళెదుటే మరొకరితో స్నేహం చేయటంవల్లే అతను అలా ప్రవర్తించాడని టి.వి. స్వరాల్లో మాయ ప్రవర్తన తప్పు అనే ధ్వని వినిపిస్తోన్న కథనాలను చూస్తూ ఉమ నవ్వుతూ, 'బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు' అని అంటుంటే మాయ కూడా చిన్నగా నవ్వి, "యూనివర్సిటీలో జాయిన్ అయ్యేవరకు యిక్కడే వుంటాను. పిన్నీ, బాబాయ్ మీరేం భయపడొద్దు" అంది మాయ.

"సారీ మాయ, భయపడ్డాను. యిక్కడే వుండు" నొచ్చుకుంటూ అని "అసలు మా మొగపిల్లల మనసులని విశాలం చేసే చదువేమేనా వుందా" అన్నాడు సుదర్శన్ ఆలోచనగా.